నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం జనవరి 07, 2025 www.navatelangana.com

జిల్లాలో 6,90,317 ఓటర్లు

- పురుషులు 3,33,070, మహిళలు 3,57,215 మంద
- వివరాలు వెల్లడించిన కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం ఫైనల్ ఎలక్టోరోల్‌ను కలెక్టర్, ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రకటించారు. కామారెడ్డి జిల్లాలో 6,90,317 ఓటర్లు కాగా, ఇందులో 3,33,070 మంది పురుషులు, 3,57,215 మంది స్త్రీలు, 32 మంది ఇతరులు. నియోజక వర్గాల వారీగా వివరిస్తే జుక్కల్ (ఎస్సీ) నియోజకవర్గంలో 2,06402 (101076 పురుషులు, 105316 స్త్రీలు), ఎల్లారెడ్డి నియోజక వర్గంలో 2,25,858 (108075 పురుషులు, 117781 స్త్రీలు), కామారెడ్డి నియోజక వర్గంలో 2,58,057 (123919 పురుషులు, 1,34,118 స్త్రీలు) ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 600 మంది సర్వీస్ ఎలక్టర్స్ ఉన్నారని వివరించారు.

రూ.7.98 కోట్ల విలువైన మత్తుపదార్థాల ధ్వంసం

నవతెలంగాణ-కామారెడ్డి



నిజామాబాద్ డివిజన్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని వివిధ స్టేషన్స్‌లో ఎన్‌డిపిఎస్ చట్టం ప్రకారం నమోదైన (71) కేసుల్లో రూ.7.98 కోట్ల విలువైన నిషేధిత మత్తు పదార్థాలను సోమవారం ధ్వంసం చేశారు. గంజాయి, ఆల్ఫ్రాజోలం, డైజోఫామ్, గంజాయి మొక్కలను జక్రాన్‌పల్లి మండలం పడక్కల్ గ్రామంలో గల మెడికేర్ సర్వీసెస్ కెమికల్ ఫ్యాక్టరీలో ధ్వంసం చేసినట్లు కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ అధికారి హనుమంతరావు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్‌లు విజయ్ కుమార్, మధుసూదన్ రావ్, షాకీర్ హైమద్, సత్యనారాయణ, ఎస్సై విక్రమ్ కుమార్, నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

బడాపహాడ్ ఉర్సు పనుల కోసం రచ్చ

- రెండు గ్రూపుల నాయకుల లొల్లి
- సమానంగా పంపిణీ చేయడంతో ప్రశాంతం
- పనులు నాణ్యతతో సక్రమంగా జరిగేనా..?

నవతెలంగాణ-వర్ని



వర్ని మండలంలోని జలాల్‌పూర్ గ్రామ శివారులో గల బడా పహాడ్ (పెద్దగుట్ట) ఉర్సుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్నాటక నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజుల పాటు అట్టహాసంగా ఉర్సు వేడుకలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేపట్టేందుకు నిమగ్నమైంది. కాగా రోడ్ల మరమ్మతులు, రంగులు వేయడం తదితర పనులు చేపట్టేందుకు రూ.16 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. అయితే పనులు కేటాయించే అంశంలో రాజకీయ నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. పనుల కేటాయింపు అంశంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం జరగగా.. తమకే కేటాయించాలంటూ అధికార పార్టీ నాయకుల్లో రెండు గ్రూపులతో పాటు ఇతరుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

బడాపహాడ్ దర్గా వద్ద నుంచి రామన్న లోంక వరకు, రహదారికి ఇరు వైపులా మొరం, లైటింగ్, సున్నం (రంగులు), కవ్వాలి ఏర్పాటుతో పాటు రెండు రోజులు అన్నదానం చేయనున్నారు. ఈ పనులు చేయటానికి కాంట్రాక్ట్ అప్పగిస్తుంటారు. అయితే ఈ సారి అధికారి పార్టీ నాయకులతో పాటు అనాధికారి పార్టీల వ్యక్తులు సైతం పోటీ పడ్డారు. గ్రూప్ రాజకీయాలతో అధికారులు నలిగిపోయారు. తీవ్ర వాగ్వాదం నడిచింది. రాష్ట్ర సిఈఓ తమ గ్రూప్‌నకు పని ఇవ్వమన్నారని ఒకరంటే ఒకరుగా పనుల కోసం గొడవ పెట్టుకోవడంతో రచ్చకెక్కినట్టయింది. కమీషన్‌ల కోసం కక్కుర్తి పడుతున్నారని.. ఇలాంటి పనులు ఎలా చేపడతారో అని అరోపణలు వ్యక్తమవుతున్నాయి. నాయకుల మధ్య అటు వక్ఫ్‌బోర్డు అధికారులు, ఇటు తహసీల్దార్ రెండు గంటల పాటు చర్చలు నడిచాయి.

సెటిల్‌మెంట్‌తో సద్దుమణిగిన పెద్దలు

తమ గ్రూప్‌నకు పని ఇవ్వాలి లేదంటే తాము ఊరుకోబోమని ఒకరంటే.. తమ గ్రూప్‌నకు రాష్ట్ర వక్ బోర్డు అధికారులు పని ఇచ్చారని అని మాటల పోరు నడిచింద. కాగా ఇరు గ్రూపుల పెద్దలను ఒప్పించి మెప్పించి పనులు విడదీసి అప్పగించడంతో వివాదం సద్దుమణిగింది. పెద్దలు శాంతించారు. రాజకీయం, పలుకుబడితో పనులు దక్కించు కున్న వారు చేపట్ట పనుల నాణ్యతపై అనేక ప్రశ్నలు ఉత్పన్నమ వుతున్నాయి. నాణ్యతతో పనులు చేపట్టిన వారికే బిల్లులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వరికి మొగి



పంటకు సోకిన మొగిపురుగు చూపుతున్న ఓ రైతు

- చలి తీవ్రతతో ఆశిస్తున్న పురుగు
- పంటల ఎదుగుదల లోపం
- దిగుబడిపై ప్రభావం చూపే అవకాశం
- ముందస్తు వరినాట్లు వేసిన చోటే వ్యాప్తి

నవతెలంగాణ-లింగంపేట్

వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్న వేళ.. పంటకు మొగి పురుగు ఆశిస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నెలరోజుల క్రితం ముందస్తు నాట్లు వేసిన చోట వరిపైర్లు పెరుగుతుండగా.. మొగి పురుగు తెగులు సోకడంతో వరి పైర్లు ఎదగలేక కుళ్ళి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మందులు పిచికారి చేస్తున్నారు. అయితే పలు చోట్ల పిచి కారి చేస్తున్నా ఫలితం లేకుండా పోతోందని వాపోతున్నారు. పంట ప్రారంభంలోనే తెగుళ్ల సోకడం పట్ల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా యాసంగిలో 3 లక్షల 90 వేల 434 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఇందులో ముఖ్యంగా అధికంగా వరి పంట 2 లక్షల 40 వేల ఎకరాల్లో బోర్ల వద్ద చెరువు అయకట్టు ప్రాంతాల్లో సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో రైతులు సాగు చేస్తున్నారు. ఇప్పటికే వరి నాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ముందస్తుగా వరినట్లు వేశారు. వరి నాట్లు వేసి నెలరోజుల సమీపిస్తుండడంతో మొగి పురుగు సోకడంతో వరి పంట కుళ్ళిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో అత్యధికంగా వరి పంట నిజాంసాగర్, ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, బాన్సువాడ, బీర్కూర్ నసురుల్లాబాద్, రామారెడ్డి మండలాల్లో సాగు చేస్తున్నారు.



చలి తీవ్రతతో తెగుళ్లు

యాసంగిలో బోరు బావుల వద్ద చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో ప్రాజెక్టు ప్రాంతాల్లో ముందస్తుగా పలువు రైతులు వరినట్లు వేశారు. నవంబర్ రెండో వారం నుంచి నాట్లు జోరుగా సాగాయి. డిసెంబర్ జనవరి నెలలో వాతావరణంలో మార్పులతో పాటు చలి తీవ్రత ఎక్కువగా ఉండటతో వరికి మొగి పురుగు ఆశించింది. ప్రస్తుతం జిల్లాలో సుమారు 13 నుంచి 14 వేల ఎకరాలకు మొగిపరుగు సోకినట్లు రైతులు చెబుతున్నారు. మరింత ఎక్కువ విస్తీర్ణంలో విస్తరించి అవకాశం ఉందంటున్నారు

కుళ్లిపోతున్న వరి కొనలు

మొగి పురుగు సోకి వరి కొనలు ఎర్రబడి కుళ్లిపోతున్నాయి. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేపట్టగా అంతలోనే పంట తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నివారణకు సూచనలు

కాగా మొగి నివారణకు వ్యవసాయాధికారులు పలు సూచనలు ఇస్తున్నారు. రైతుల పాటిస్తే తెగుళ్ల నుంచి నివారణ కలిగే అవకాశం ఉంది. వర్షాకాలం తర్వాత నేలను దున్నకుండా పంట వేసిన చోట సైతం వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. నేలను దున్నకుండా యాసంగి పంటకు నేరుగా దుమ్ము చేయడంతో మొగిపురుగు వచ్చే అవకాశం ఉందన్నారు. వరి పూప నుండి బయటకు వచ్చి మొగి రెక్కల పురుగులు వరి నారుమల్లుపై గుడ్లు పెడతాయని రైతులు వరి నారుమల్లు నాటు వేయడానికి మూడు నుండి నాలుగు రోజులు లేదా ఒక వారం రోజుల ముందు 2.5 లీటర్ల వేప నూనె ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయడం వల్ల ఈ మొగి పురుగు గుడ్లు అనేది కుళ్ళి పోతాయని నాటువేసిన 45 రోజుల వరకు మోగి పురుగు విడుద నుండి పంటను కాపాడుకోవచ్చు అని అంటున్నారు. అదే సమయంలో వరి నారుమల్లు నుంచి తుంచి వేయడం వల్ల కొద్ది వరకు ముగింపు నివారించవచ్చు అంటున్నారు. నాటు వేసిన వరి నాటు 15 రోజులు మొగి పురుగు నివారణ కోసం రైతులు కార్బాస్ హైడ్రో క్లోరిన్ నాలుగు గ్రాముల గుళికలు ఎకరాకు కిలో చొప్పున ఇసుకలో కలిపి చల్లాలని రైతులు గుళికలు చల్లేటప్పుడు వరి పంటల్లో నీరు తక్కువగా ఉంటే చాలు అడుగులోనికి నీళ్ల వచ్చే విధంగా ఉంచి గుళికలు చల్లాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. గుళికలు చల్లినప్పుడు ఉన్న నీళ్ల అదే మడిలో ఇంకేటట్లు చూడాలన్నారు. లేదా క్లోరో 50 ఈసీ 500 మిల్లీమీటర్ల లేదా ల్యాండ్ ఆ సైలో త్రిన్ 250ఎం 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల కూడా నివరించవచ్చని చెబుతున్నారు. మొగి పురుగు నివారణపై వ్యవసాయ అధికారులు పలుచోట్ల క్షేత్రస్థాయిలో పర్యటించే రైతులకు సూచనలు చేయాలని రైతుల కోరుతున్నారు.

యథేచ్ఛగా కొనసాగుతున్న పైపుల తరలింపు

సోమవారం నాటికి మిగిలిన పైపులు



పెద్దమొత్తంలో పైపుల తరలింపు



ఆదివారం ఫొటో

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం తిమ్మాపూర్ గ్రామ చెరువు వద్ద ఉన్న ప్యాకేజ్ 21 పైపులు మరో రెండు రోజుల్లో పూర్తిగా తరలిపోయేలా ఉన్నాయి. సుమారు 1800 పైపులను అక్కడ వ్యవసాయ భూములలో ఏర్పాటుచేసి సాగునీటిని అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం వాటిని కొనుగోలు చేసి నిల్వ ఉంచింది. ఆ పనులు అర్ధంతంగా ఆగిపోవడంతో దళారులు వాటిని ఆసరా చేసుకొని జెసిబి ల ద్వారా వేల రూపాయలకు పైపులను అమ్మకాలు చేపడుతూ 1800 పైపులకు గారు ప్రస్తుతం 14 పైపులే మిగలడంతో పదిహేడు వందల పై చిలుకు పైపులను అమ్మి వ్యాపారం చేసుకున్నారు. ప్రస్తుతం మొదలు రెండు రోజుల్లో ఆ పైపులను సైతం అమ్మకాలు చేపట్టి ఆ ప్రదేశాన్ని ఖాళీ ప్రదేశంగా మార్చే ప్రయత్నాలను వ్యాపారస్తులు ప్రయత్నిస్తున్నారు. రోజు ఒక ట్రాక్టర్లో రెండు నుంచి మూడు పైపులను తరలిస్తున్నప్పటికీ అటువైపుగా సంబంధిత అధికారులు కానీ పోలీసులు కానీ స్పందించకపోవడంతో అక్రమార్కులకు ఆ పైపులు వరముగా మారాయి. వందలాది పైపులు మాయమైతున్నా ఇరిగేషన్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిం చడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తిగా తరలింపు చేపట్టిన తర్వాత అధికారులు అక్కడికి వచ్చి ఏమి చేస్తారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బహిరంగంగానే సాయంత్రం సమయంలో పైపులను తరలిస్తున్న సంబంధిత అధికారులు పోలీసులు ప్రేక్షక పాత్ర పవించడం పట్ల అనుమానాలను రేకిస్తున్నాయి.

పోరాటాలతోనే అంగన్‌వాడీల సమస్యలకు పరిష్కారం

- ఆవిర్భావ దినోత్సవంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షులు రమేష్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవుతుందని, కావున పోరాట పంథా వీడొద్దని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ వ్యవస్థ ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా సోమవారం సీఐటీయూ కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. దేశంలో పసిపిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ కోసం వారికి పౌష్టిక ఆహారాన్ని అందించటం కోసం ప్రారంభించిన ఐసిడిఎస్ నేడు దేశవ్యాప్తంగా సుమారు 7600 పైగా ప్రాజెక్టులలో విస్తరించి ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు ఆయాలకు 50 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ ప్రభుత్వం వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా కానీ కార్మికులకు కానీ గుర్తించకుండా అతి తక్కువ వేతనాలను ఇస్తూ గౌరవ వేతనం పేరుతో శ్రమదోపిడీ చేస్తున్నారని అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం టీచర్లు, ఆయాలు ఉద్యమాలు నిర్వహించి కొద్దిపాటి వేతనాలను పెంచుకున్నారని కానీ నేటికీ ప్రభుత్వ సౌకర్యాలు కానీ, కనీస వేతనాలు కానీ ఏవి అమలు జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సమస్యల పరిష్కారం కోసం సంఘటిత ఉద్యమాలే పరిష్కార మార్గమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు వాణి, సూర్య కళ, జరీనా, సునీత, సందీప, రాజ్యలక్ష్మి, సరిత తదితరులతో పాటు నాయకులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరించిన అంగన్‌వాడీలు, నాయకులు

ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి

ఆర్మూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అంగన్ వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు పి.చంద్రకళ డిమాండ్ చేశారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని శాస్త్రి నగర్‌లోగల సీఐటీయూ కార్యాల యంలో ఆవిర్భావ దినోత్సవ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు, సీఐటీయూ మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఆయాలకు రెండున్నర లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హెల్పర్లకు ఎస్ఎస్‌సి విద్యార్హత ప్రకారం ఇచ్చే ప్రమోషన్లను రద్దు చేసి ఉన్న ఫలంగా విద్యార్హతను ఇంటర్‌గా మార్చిందన్నారు. దీనివల్ల అనేక సంవత్సరం నుండి ప్రమోషన్ల కొరకు ఎదురుచూస్తున్న హెల్పర్ల ఉద్యోగాలపై ప్రభుత్వం మట్టి కొట్టిందని అన్నారు. అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లుగా దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ విధానం తెస్తానని ప్రభుత్వం చెబుతుందని తెలిపారు. పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను జారీ చేయాలని అన్నారు. అంగన్‌వాడీ టీచర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గోదావరి, సెక్టర్ లీడర్లు అరుణ, లక్ష్మి, జగదాంబ, భారతి, టీచర్స్, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు

ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు లబ్దిదారులను గుర్తించాలి

- జిల్లా సమాఖ్య సమావేశంలో డీఆర్‌డీవో సాయాగౌడ్



మాట్లాడుతున్న సాయాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు లబ్ధిదారులను గుర్తించి జాబితా జిల్లా కార్యాలయానికి పంపాలని డిఆర్‌డిఓ డి.సాయగౌడ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్‌డిఏ ఆఫీసులో జిల్లా సమాఖ్యా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. డి.సాయగౌడ్ మాట్లాడుతూ అన్ని మండలాలలో ఇందిర మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్లు, మొబైల్ ఫిష్ కౌంటర్లు, దేశి కోళ్ల మదర్ యూనిట్ లు, ఇతర ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు లబ్ధిదారులను గుర్తించి జాబితా జిల్లా కార్యాలయానికి పంపాలని తెలిపారు.

ఎస్ఈఆర్పి ద్వారా జిల్లా లో ఎడపల్లి మండలం జానకంపేట్‌లో 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని, అదేవిధముగా జిల్లాలో మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యలు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఎవరైనా ముందుకు వస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇటీవల మరణించిన 2 సిసి ల ఆత్మశాంతి కొరకు 2 నిమిషాల పాటు మౌనం పాటించి అధికారులు, జిల్లా సమాఖ్య సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో డిపిఎం లు సంధ్యారాణి, నీలిమ, సాయిలు, మారుతి, శ్రీనివాస్, శ్రీనిధి ఆర్ఎం రాందాస్, ఎపిఎం ఐబీ సరోజిని, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధ, కార్యదర్శి లావణ్య 28 మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి

- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి
- వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యలపై జిల్లాలోని ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, పెన్షన్లు, ఇతర సమస్యలపై అర్జీలను సమర్పించారు. తాజాగా 96 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని, ఇప్పటికే సర్వే చేసిన వివరాల్లో రూఫ్ వివరాలు, గోడల వివరాలు పరిశీలించాలని అన్నారు. ఇంతకుముందు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లు, దివ్యంగుల లబ్ధిదారులకు పంపిణీ చేసిన రెండు పడక గదుల ఇళ్ల వివరాలు రేపటి లోగా సమర్పించాలని ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఇండ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వచ్చే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామాల్లో ముందస్తు ప్రణాలికలు సిద్ధం చేయాలని అన్నారు. గత వేసవి కాలంలోని సమస్యలు దృష్టిలో ఉంచుకొని వచ్చే వేసవిలో తాగు నీటి సమస్యలు రాకుండా అద్దె బోర్లు పరిశీలించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని, మురికి కాల్వల్లోని చెత్తను తొలగించాలని, మురికి కాలువల్లోని నీరు రోడ్ల పైకి రాకుండా చూడాలని తెలిపారు. వేసవిలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాల న్నారు. ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయాలనీ తెలిపారు. నర్సరీల్లో మొక్కలను వందశాతం సంరక్షించాలని తెలిపారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు వారి క్షేత్ర పర్యటనలో అన్ని అంశాలపై సమీక్షించాలని, పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్ పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న పెద్దివెంకట్రాములు

అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని.. సర్వే కూడా పైపైనే కాకుండా లోతైన పరిశీలన చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దివెంకట్రాములు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ రోజుల్లో భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని వస్తువుల రేట్లు పెరిగినాయి. 5 లక్షలు సరిపోవ్వు, కేంద్ర ప్రభుత్వం వారు ఐదు లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం వారు ఐదు లక్షల కలిపి 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. వెంటనే ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కూడా కట్టించాలని కోరారు. ఉపాధి పని దినాలు 150 రోజులకు పెంచి 400 రూపాయలు కూలి ఇస్తామని రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వం దాని ఊసే ఎత్తటం లేదని అన్నారు. అలాగే ఒంటరి మహిళలకు కూడా 12,000 సంవత్సరానికి ఇవ్వాలని, వ్యవసాయ కూలీ లకు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుబంధు పడుతున్న వాళ్లకు ఇవ్వము అని వార్తలు వినిపిస్తున్నాయని కానీ, అది కరెక్ట్ కాదు అని అరెకరం, ఎకరం, రెండు ఎకరాలు, మూడు ఎకరాలు ఉన్నవాళ్లు వారి పొలం పనులు పది పదిహేను రోజులు మించకుండానే అయిపోతున్నాయి. ఆ తర్వాత మొత్తం 300 రోజుల పైన కూలి పని మీదనే ఆధారపడుతున్నారని, అందుకోసం వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సంవత్సరానికి 12000 అందేలా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గోశం లక్ష్మి ,సహాయ కార్యదర్శి ఎన్ గోవర్ధన్, సభ్యులు బోండ్ల లక్ష్మీ నరసయ్య, చంద్రకాంత్, నర్ర కళ, నర్ర లావణ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామ అభివృద్ధి కమిటీ, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో బంగారు, వెండి పతకాలు సాధించిన రోజా, సోనియాలను, తమిళనాడులో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన 38వ జాతీయ క్రీడ పోటీలకు ఎంపికైన షేక్ నేహలను సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకట్రామ్ నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు సాయిరాం, మాజీ విడిసి అధ్యక్షులు సత్యనారాయణ, భూపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాయిలు, వ్యాయామ ఉపాధ్యాయులు దేవేందర్, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని నారాయణపేట గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ రాజేందర్ లబ్ధిదారులకు అందజేశారు. పాల్దేయ్ చిన్న వెంకన్నకు 35 వేల రూపాయలు, తంబూరు సాయన్నకు 25 వేల రూపాయల చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్ అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, కాంగ్రెస్ నాయకులు గంగారం , సాయన్న, కన్నయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కేదారేశ్వర ఆశ్రమంలో క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్



పరీక్షలు చేస్తున్న వైద్యులు

నందిపేట్‌లోని పలు గుట్ట ప్రాంగణంలో శ్రీకేదారేశ్వర ఆశ్రమం ట్రస్ట్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, కృష్ణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హైదరాబాద్ శ్రీ కేదారేశ్వర ఆశ్రమం ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలందరికీ ఉచిత రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజిక శ్రీ బాలయోగి రాములు మహారాజు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాలను కాపాడుకుంటూ జీవన మనుగడ కొనసాగించాలని కోరారు. ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. తదనంతరం బెంగళూరు నుంచి విచ్చేసిన మెడికల్ టీం పర్యవేక్షణలో మహిళలకు రొమ్ముక్యాన్సర్ టెస్టులు నిర్వహించారు. మంగళవారం కూడా ఈ అవకాశం ఉందని, ఎవరైనా చేయించుకునే వారు ఉంటే ఉదయం 10 నుండి ఒంటి గంట ప్రాంతంలో వచ్చి చేయించుకోవాలని క్లబ్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆర్ గంగారెడ్డి, కార్య నిర్వహణ అధికారి నోవా లైఫ్ హాస్పిటల్ డాక్టర్ నవీన్ మాలు, బిరెల్లి నర్సింగ్ రావు, కిమ్స్ పిఆర్ఓ కరుణాకర్, వైద్య సిబ్బంది ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

- కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలంటూ డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8న ఇంద్రాపార్క్ వద్ద బీసీ విద్యార్థుల సమర శంఖారావం ఉంటుందని బిసి విద్యార్థి సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ ద్యాగ శేఖర్ పటేల్ అన్నారు. పట్టణంలోని సివిఆర్ జూనియర్ కాలేజ్ లో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారుగా 4.500 కోట్ల ఫీజు రియాబర్స్మెంట్ స్కాలర్ షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఏ విధంగా అయితే స్కాలర్ షిప్ వస్తుందో అదేవిధంగా బీసీ విద్యార్థిలకు కూడా ర్యాంకుతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. బీసీ గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. బీసీలకు ప్రవేట్ యూనివర్సిటీలలో రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. పూలే ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలన్నారు. హైదరాబాదులో 10 ఎకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బీసీ విద్యార్థి నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి బీసీ విద్యార్థుల సమర శంకరాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సివిఆర్ జూనియర్ కాలేజ్ కరెస్పాండంట్ కొట్టూరి గిరిరాజ్ సార్, నరేష్, సాయితేజ, మనోహర్, మహేష్, రుచిత్, కార్తీక్, నితిన్, భార్గవ్, భారత్, రిషిత, వరుణ్ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని వెలికి తీస్తే జర్నలిస్టును హత్య చేస్తారా?

- మాజీ కల్చరల్ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్ ఆవేదన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన ఎన్డీటీవీ రిపోర్టర్, పరిశోధక జర్నలిస్ట్, యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు ముఖేశ్ చంద్రకర్ జర్నలిస్టుగా తమ బాధ్యతల్ని నిర్వర్తిస్తూ అవినీతిని వెలికి తీసినందుకు సంబంధిత కాంట్రాక్టర్ దారుణ హత్య చేయడం అమానవీయ చర్యగా మాజీ కల్చరల్ జర్నలిస్ట్ కంకణాల రాజ శ్వర్ పేర్కొన్నారు. సోమవారం వేల్పూర్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ ప్రాంతంలోని గంగలూరు-హిరోలి రోడ్డు ప్రాజెక్టులో జరిగిన అవినీతిని జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ బయటపెట్టారన్నారు. ప్రాజెక్టు టెండర్ విలువ ప్రారంభంలో రూ.50 కోట్లు కాగా, ప్రాజెక్టు డిజైన్‌లో ఎలాంటి మార్పులు లేకుండా ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ.120 కోట్లకు పెంచినట్లు జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ప్రజల ---దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. తర్వాత ముఖేష్ హత్యకు గురి అయినట్లు తెలుస్తోందన్నారు. మృతదేహం బాగా ఉబ్బిపోయిన స్థితిలో చట్టన్ పరలోని కాంట్రాక్టర్ సురేష్‌కు చెందిన ఇంటి ప్రాంగణంలో కనిపించడం అత్యంత హేయమైన సంఘటన అన్నారు. ఇలాంటి దుర్ఘటనల వల్ల జర్నలిస్టులు భయభ్రాంతులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తద్వారా జర్నలిస్టులు అభద్రత భావానికి లోనవుతారని కంకణాల రాజేశ్వర్ వాపోయారు. జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యకు కారకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దర్యాప్తు జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

బీసీ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

రాబోయే ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామద్రి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కామారెడ్డిలో ఎన్నికల ముందు బీసీ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఎన్నికలకు పోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రచ్చ సుదర్శన్, బండారి యాదగిరి, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ వినోద్ కుమార్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్‌ఉన్నారు.

బాల మల్లేష్, పోటు ప్రసాద్‌కు నివాళి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ శ్రద్ధానంద్ గంజ్ హమాలి యూనియన్ హాల్లో బాల మల్లేష్, పోటు ప్రసాద్ సంస్మరణ సభలో వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. అమరజీవి కామ్రేడ్ బాలమల్లేష్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. ఆయన చిన్ననాటి నుండి మక్దూమ్ భవన్లో రెడ్‌గార్డ్‌గా, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడిగా సేవలందించారని, కార్మికుల కోసం అనేక సంఘాలు ఏర్పాటు చేశారని అన్నారు. సమ సమాజం కోసం పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని అప్పుడే వారికి ఘనమైన నివాళులు అని అన్నారు ఈ సంస్మరణ సభలో నాయకులు పి.హనుమన్లు, పరశురాం, నరేష్, అమర్, శ్రీహరి, అంబాదాస్, బొజరాజు, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోగల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీసీ టీవీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

ప్రజావాణికి 122 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 122 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లను తొలగించాలి..

మానవాళికి, ప్రకృతికి ప్రమాదకరమైన కోనో కార్పస్ చెట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్లు మానవాళికి, ప్రకృతికి తీవ్ర నష్టకరమని అన్నారు. ఈ చెట్లు భూగర్భ జలాలను విస్తృతంగా పీల్చుకుంటూ, ఇతర చెట్లను పెరగనియ్యవన్నారు. ఈ చెట్ల పుప్పొడి పీలిస్తే శ్వాసకోశ వ్యాధులు వస్తాయన్నారు. ఈ చెట్లపై పక్షులు కూడా వాలవంటే ఇవి ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవాలన్నారు. కోనో కార్పస్ చెట్లు ప్రమాదకరమైనవని శాస్త్రవేత్తలు సైతం తేల్చారన్నారు. అందువల్లే ఈ చెట్లను ప్రపంచ దేశాలు నిషేధించాయని, మనదేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ నిషేధించారన్నారు. ఈ చెట్ల వల్ల ఇప్పటికే చాలామంది తీవ్ర శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరింత మంది అనారోగ్యాల బారిన పడకుండా, ప్రకృతి సమతుల్యం కోసం ఈ చెట్లను వెంటనే తొలగించాలన్నారు. కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కోనో కార్పస్ చెట్లను నగరంలో వీలైనంత తొందరగా తొలగించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొంగర శ్రీనివాసరావు, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, న్యాయవాది రాహుల్ పాల్గొన్నారు.

మా భూమి మాకు ఇప్పించాలి
ప్రజావాణిలో కలెక్టర్, డిపిఓ లకు వినతి

కమ్మర్‌పల్లి : బఫర్ జోన్ లో అక్రమంగా ఇల్లు కడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా భూమి మాకు ఇప్పించాలని కోరుతూ వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామానికి చెందిన గుర్తుల సత్యగంగు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు, డిపిఓ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధితురాలు గుర్తుల సత్యాగంగు మాట్లాడుతూ వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో 44, 46 సర్వే నంబర్లలో తనకు 6 గుంటల భూమి ఉన్నట్లు తెలిపారు. ఆ పక్కనే బుర్కుంట చెరువు దగ్గర బఫర్ జోన్‌లో 40 బి/1, 40బి/2, 40బి/2/2, 41 గల సర్వే నంబర్లలో వ్యవసాయ భూమి ఉందన్నారు. ఈ భూమిని నాలాగా మార్చి ఓపెన్ ప్లాట్లు పెట్టి అమ్ముతున్నారన్నారు. పక్కన 44 సర్వే నెంబర్ లో తమ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కొంత భాగంలో నిర్మాణము చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమినిఇప్పించాలని కలెక్టర్ కు విన్నవించుకున్నట్లు తెలిపారు. మా భూమిలో నిర్మాణం చేస్తున్న వారికి పర్మిషన్ ఇవ్వవద్దని పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు పెట్టుకున్నామన్నారు. అయినప్పటికీ ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని అడుగగా ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని చెబుతున్నారని, పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని కోరారు.

సివిల్ సప్లై హమాలీల కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న హమాలీలు

సివిల్ సప్లై కార్పొరేషన్ హమాలీలు ఆరవ రోజు సమ్మెలో భాగంగా సోమవారం నిజామాబాద్ గిరిరాజ్ కళాశాల నుండి ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. కార్మికులన భయభ్రాంతులకు గురిచేస్తూ ఎంఎల్ఎస్ పాయింట్ల దగ్గర పోలీసులను పెట్టి బియ్యం సరఫరా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఆ ప్రయత్నాన్ని ఉపసంహరిం చుకోవాలని అన్నారు.

కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఒకరే అయినప్పటికీ పెరిగిన రేట్ల జీవో ఇచ్చే అధికారం ఆయనకే ఉన్నప్పటికీ రేట్లు వేతనాలను నాలుగు నెలల క్రితం పెంచడానికి అంగీకరించి జీవో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులవేతనాలకి ప్రభుత్వ బడ్జెట్‌కు సంబంధం లేకున్నా ప్రభుత్వం జీవో ఇవ్వకుండా సంక్రాంతికి ప్రజల్ని పస్తులుంచే ప్రయత్నం చేస్తున్నట్టుగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా వెంటనే జీవోను విడుదల చేసి సమ్మెను విరమింపజేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్‌క వినతిపత్రం సమర్పించి కమిషనర్ తో చర్చించమని కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమాన్లు, సివిల్ సప్లై యూనియన్ జిల్లా కార్యదర్శి దేవేందర్, బాజన్న, బాబర్, మౌలానా, హైమద్, రాజశేఖర్, వెంకటేష్, ఫారూఖ్, జిల్లా నలుమూలల నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం

నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్/జక్రాన్‌పల్లి

ఈనెల 7న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిచ్పల్లి కేఎస్ఆర్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు నిజామాబాద్ నుడా చైర్మన్ కేశ వేణు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ దీప్‌దాస్ మున్షీ, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంఎల్సీ జీవన్ రెడ్డి, రూరల్ ఎంఎల్ఎ భూపతి రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు, పిసిసి డెలిగేట్స్, డిసిసి డెలిగేట్స్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి నిజామాబాదు నగర కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు హాజరుకావాలని తెలిపారు.

జక్రాన్‌పల్లి : ఈనెల 7న మంగళవారం 3 గంటలకు డిచ్‌పల్లి కెయస్ఆర్ గార్డెన్ నందు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి తెలిపారు. సహకార సంఘాల అధ్యక్షులు. మండల అన్ని విభాగాల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, కిసాన్ కాంగ్రెస్, సేవాదళ్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ అందరినీ సమావేశానికి హాజరు కావాలని అన్నారు.

కేసీఆర్ రైతు బంధువు.. రేవంత్‌రెడ్డి రాబంధు

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్
- మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిరసన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ రైతు బంధువు అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబంధువుని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ విమర్శించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 63వ నంబర్ జాతీయ రహదారిపై కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్ర మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదేశాలమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ మాట్లాడుతూ.. రైతు భరోసాతో కాంగ్రెస్ నైజం మరోమారు రుజువైందని, రూ.15 వేలు చెప్పి రూ.12 వేలు ఇస్తామంటున్నారన్నారు. రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాయాలన్నారు. రైతు భరోసా విషయంలో మాట తప్పిన రాహుల్, రేవంత్ రెడ్డితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, రైతు బంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొన్ని కంటి నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

సర్వ శిక్ష అభియాన్‌లో
ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్రంలో సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు చేపట్టిన దీక్ష న్యాయబద్ధమైన అని వారికి అండగా తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్ ఫోరం ఉంటుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అశోక్ గౌడ్ తెలియజేశారు. వారిని రెగ్యులర్ చేస్తూ స్కేల్ ఇవ్వాలని డీఎస్సీ మెరిట్ లిస్టు ఆధారంగా రోస్టర్ పాయింట్ ప్రకారం నియమించారు కాబట్టి వారిని రెగ్యులర్ చేయడం న్యాయమైన డిమాండ్ అని అన్నారు. సర్వ శిక్ష అభియాన్‌లో భాగంగా కేజీబీవీ వారిని కూడా రోస్టర్ ప్రకారం నియమించారు. కాబట్టి వారిని కూడా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిఆర్‌పి, ఎంఐఎస్ కోఆర్డినేటర్, టిఆర్టి, ఏఆర్‌కె, కంప్యూటర్ ఆపరేటర్, క్లర్క్, అకౌంటెంట్, అటెండర్, వాచ్మెన్ తదితరులను టీచింగ్, నాన్ టీచింగ్ వృత్తి విద్య కోర్సులను పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వార క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందివ్వనున్నామని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 04.01.2025 నుండి తేది 20.01.2025 న సాయంత్రం 5.00 గం. ల వరకు క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఆన్లైన్ OBMMS web: tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య పార్లమెంట్ లో హోమ్ మంత్రి అమిత్ షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా జిల్లా బిజెపి కార్యాలయాల ముట్టడి పిలుపు మేరకు నిజామాబాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాల మహానాడు నాయకులను నిజామాబాద్ మూడో టౌన్ సర్కిల్ సీఐ శ్రీనివాస్ రాజ్, 3 టౌన్ ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు అరెస్టు చేసి మూడవ టౌన్ కు తరలించారు. మాల మహానాడు రాష్ట్ర నాయకులు అరగుల సురేష్ , మాలమహానాడు జిల్లా కార్యదర్శి నాంది విజయ్, భీమ్ ఆర్మీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు చెక్క వెంకట్ రమణ, నిజామాబాద్ టౌన్ అధ్యక్షులు యస్ విజయ్ ,జిల్లా నాయకులు నాయుడు రాజు, పోచమ్మ గల్లి మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్, యస్ దయానంద్‌ను అదుపులోకి తీసుకొన్నారు.

పిహెచ్‌సిలో వైద్యులకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న వైద్యులు

నవతెలంగాణ-ఏర్గట్ల


అంటువ్యాధులు కానీ వ్యాధుల గురించి వైద్యులకు శిక్షణను ఇచ్చేందుకు జిల్లా వైద్యారోగ్యశాఖ నుండి డాక్టర్ వినీత్, సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు సోమవారం ఏర్గట్ల పిహెచ్‌సి కి వచ్చినట్లు మెడికల్ ఆఫీసర్ రక్షిత రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఏఎన్ఎం లకు, ఎంఎల్‌హెచ్‌పి లకు శిక్షణ ఇచ్చి, తగు సలహాలు,సూచనలు అందించారని ఆమె అన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ ఇందిర,హెచ్‌ఈఓ మోతీరాం,హెచ్.ఎస్.విజయ, హెల్త్ అసిస్టెంట్లు పండరీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు జైలు శిక్ష

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

నిజామాబాద్ నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపి రూరల్ పోలీసులకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డాడు. రూరల్ ఎస్ఐ ఆరిఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. బైపాస్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా లక్ష్మణ్-40, వేల్పూర్ గ్రామ- మండల వాసికి చెక్ చేయగా ఆల్కహాలు 390,% రాగ సోమవారం ఉదయం మార్నింగ్ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

మ్యాస్ ఒలంపియాడ్‌లో బ్లూ బర్డ్స్ విద్యార్థిని ప్రతిభ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జిరాయత్‌నగర్ బ్లూ బర్డ్స్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న జనీరా ఫాతిమా అనే విద్యార్థిని మ్యాస్ ఒలంపియాడ్‌లో ప్రతిభ కనపరచి రీజియంలో రెండవ స్థానం సాధించినట్టు పాఠశాల కరస్పాండెంట్ అవే సుద్దిన్ సోమవారం తెలిపారు. గత డిసెంబర్ 16న ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొని రీజియన్ లోనే రెండో స్థానం పొందడం పట్ల విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఆరు, ఏడు, పదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ సంధ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు కోసం ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. https//:telanganams.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఇతర విద్యార్థులు రూ.200 ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. ఆరవ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు, ఏడవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

గంజి గుమాస్తాల సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని గంజిలో గుమస్తాలుగా పనిచేస్తున్న వారు జిల్లా కేంద్రంలోని గంజి వర్తక సంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లక్డే మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా ఏ.రాజేందర్రావు, కార్యదర్శిగా గోపు సంతోష్, సహాయ కార్యదర్శిగా పయ్యావుల శ్రీనివాస్, కోశాధికారిగా పాత ప్రకాష్, కార్యవర్గ సభ్యులుగా ఏలేష్ యాదవ్, ఆర్కిటీ సంజీవరెడ్డి, దేవుని వెంకటేశం, ఆకుల రవీందర్, కళాలి లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, కె.చంద్రమౌళి, అంజయ్య, తదితరులను ఎన్నుకున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్..
పేదప్రజల ఆరోగ్యానికి వరం

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్

సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేద ప్రజల ఆరోగ్యానికి వరం లాంటిదని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు అన్నారు. సోమవారం మండలానికి మంజూరైన దాదాపు 35 మంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, మద్నూర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

మండలంలోని కోడిచెర గ్రామానికి చెందిన పాంచాల్ సందీప్‌కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు విచ్చేసిన సందర్భంగా మండల తహసీల్దార్ ఎండి ముజీబ్, సిబ్బంది ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బొకేను అందించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో టిపియుఎస్ తపాస్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్‌ను జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ఆవిష్కరించారు. టిపియూఎస్ తపాస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండావార్ పండరి నాథ్, ప్రధాన కార్యదర్శి అజిత్ పవర్, జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, ఎంఎన్ఓ మల్లేశం, మండల కోశాధికారి సత్యం, జిల్లా కార్యదర్శి సంజయ్ గోజే పాల్గొన్నారు.

టిపియుఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం..

టీపియుఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యేను మండల శాఖ అధ్యక్షులు పండరీనాథ్, ప్రధాన కార్యదర్శి అజిత్ పవార్, జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, ఎంఎన్ఓ మల్లేశం, మండల కోశాధికారి సత్యం, జిల్లా కార్యదర్శి సంజయ్ గోజే, తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఇరుముడి పూజ మహోత్సవంలో ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాముల సన్నిధిలో ఇరుముడి పూజ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ఇరుముడి మహోత్సవానికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు హాజరయ్యారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఇరుముడి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు గురు స్వాములు ప్రత్యేకంగా సన్మానించారు. అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించి శబరిమలై దర్శనం కోసం తరలివెళ్లారు. అయ్యప్ప స్వాముల సన్నిధికి ఎమ్మెల్యే భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు అయ్యప్ప స్వాములు సన్నిధి అభివృద్ధి పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

రెడ్డి సంఘాల అభివృద్ధి కృషి చేస్తాం

- రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఆయా గ్రామాల్లోని రెడ్డి సంఘాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని రెడ్డి సంఘం మండల సభ్యులు తెలిపారు. సోమవారం మండల సంఘంను ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా పొద్దుటూరు నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జంగం నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏనుగు రమేష్ రెడ్డి, కోశాధికారిగా కటికం రాజిరెడ్డి, సహాయ కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, సలహాదారులుగా ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నట్టు తెలిపారు. మరో 30 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు. మండల సభ్యులు తమను నమ్మి మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ఆయా గ్రామాల్లోని సంఘాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా తాము అండగా ఉండి సాయ సహకారాలు అందిస్తామని నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



అక్రమ ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న రెవెన్యూ, పోలీసులు

నవతెలంగాణ-పొతంగల్

మండలంలోని సుంకిని గ్రామంలో అక్రమ ఇసుక రవాణా నిరోధించేందుకు ఏర్పాటు చేసిన రెవెన్యూ, పోలీసు టీం రెండు ఇసుక అక్రమ రవాణ ట్రాక్టర్లను పట్టుకున్నారు. తగు చర్యల నిమిత్తం, ఆర్‌టిఎ రవాణ శాఖ అధికారులకు పంపినట్టు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. ట్రాక్టర్లు సుంకిని గ్రామానికి చెందిన షిండే రంజిత్‌వని గుర్తించినట్టు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పార్టీ బీమా చెక్కు అందజేత



బీమా చెక్కును అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

మండలంలోని బెల్లాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కట్ట గంగాధర్ మృతి చెందడంతో ఆయన భార్య పద్మకు పార్టీ నాయకురాలు ఆయేషా ఫాతిమా రూ.2 లక్షల రూపాయల బీమా చెక్కును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఉన్నందున మృతునికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీమా సహాయం చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాజు, లక్ష్మణ్, రవీందర్ యాదవ్, గణేష్ పటేల్, శ్రీనివాస్, సాయరెడ్డి తదితరులున్నారు.

ఆలయాల్లో దొంగల బీభత్సం



తాళం పగులకొట్టిన దొంగలు.. చిందర వందరగా పడి ఉన్న దుస్తులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి పుస్తె మట్టెలు, ఆభరణాలు, మైక్‌సెట్, హుండీలోని నగదు దొంగతనం జరిగిందని తెలిపారు. అనంతరం ఆలయ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పాలిటెక్నిక్ కళాశాలను తరలించవద్దు



వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మాల్‌తుమ్మెద శివారులో గల పాలిటెక్నిక్ కళాశాలను ఇక్కడి నుంచి తరలించొద్దని కోరుతూ సోమవారం మాజీ జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. పాలిటెక్నిక్ కళాశాలను ఇక్కడి నుంచి తరలిపోకుండా చూడాలని వారు పేర్కొన్నారు. ఆయన వెంట ప్రధాన కార్యదర్శి మంగలి యాదగిరి, మైనార్టీ అధ్యక్షుడు ఫరీద్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, నాయకులు హనుమంత్‌రెడ్డి, లక్ష్మీకాంతం, వంశీ గౌడ్ తదితరులున్నారు.

మా టీచర్లు మాక్కావాలని విద్యార్థుల నిరసన



నిరసన తెలుపుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

మా టీచర్లు మాక్కావాలని కోరుతూ సోమవారం అమ్దాపూర్ కేజీబీవీ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో తమ నిరసన చేపట్టారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో భాగంగా కేజీబీవీ టీచర్లు గత నెల రోజులుగా సమ్మెలో ఉన్నారు. దీంతో ప్రభుత్వం విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తాత్కాలికంగా ఇతర పాఠశాలల నుంచి డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను సర్దుబాటు చేసింది. ఈ క్రమంలో పాఠశాల విద్యార్థులు తమకు తమ టీచర్లే కావాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగుల డిమాండ్లను ఇప్పటికీ పరిష్కరించకపోవడంతో ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఉధృతంగా సమ్మె చేపడుతున్నారు. విద్యార్థుల నిరసన సమాచారం తెలుసుకున్న బోధన్ ఎంఈవో నాగయ్య పాఠశాలకు చేరుకుని వారిని సముదాయించడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

ప్రజావాణిలో ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-తాడ్వాయి


తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ రహీముద్దీన్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారి నర్సింలు, ఐసిడిఎస్ సూపర్వైజర్, శివలక్ష్మి, ఆరోగ్యశాఖ, పశువైద్యాధికారి రమేష్, ఆర్అండ్‌బీ, ఐకెపి, విద్యుత్‌శాఖ, తదితర శాఖల అధికారులు హాజరైనట్లు తహసీల్దార్ తెలిపారు.

కస్తూర్బా పాఠశాలకు పోలీస్ బందోబస్తు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో పాఠశాలలో విద్యార్థులకు రక్షణగా.. సాయంత్రం నుంచి ఉదయం వరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వరి సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి



రైతులకు సూచనలిస్తున్న విస్తరణ అధికారిణి

నవతెలంగాణ-నిజాంసాగర్

వరి సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి రేణుక తెలిపారు. సోమవారం మహమ్మద్‌నగర్ మండలంలోని మాగ్దంపూర్ గ్రామ శివారులో రైతులు నాటు వేసే వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు నాటు వేసేటప్పుడు ఆకు కొనలను తుంచడం వలన ప్రధాన పొలంలో వచ్చే కాండం తొలుచు పురుగు నివారించవచ్చునని సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మొక్కజొన్న సాగుపై రైతు నేస్తం

- రైతులు అత్యధికంగా పాల్గొనాలి
- ఏవో రాజు

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రతి మంగళవారం నిర్వహించే వ్యవసాయ సలహాలు సూచనలపై అవగాహన కోసం కాన్ఫరెన్స్ కార్యక్రమం చేపడుతుందని ఏవో రాజు సోమవారం పేర్కొన్నారు. ఈ నెల 7న మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే రైతు నేస్తం ద్వారా మొక్కజొన్న సాగుపై సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్టు తెలిపారు. మద్నూర్, డోంగ్లి మండల రైతులు రైతు నేస్తం మొక్కజొన్న సాగుపై సలహాలు సూచనలు అవగాహన కోసం మంగళవారం నిర్వహిం చే కాన్ఫరెన్స్‌కు ఇరు మండలాల వ్యవసాయ రైతులు రైతు వేదికలకు అత్యధికంగా హాజరు కావాలని మద్నూర్ మం డల వ్యవసాయ అధికారి రాజు ఒక ప్రకటనలో రైతులను కోరారు.

కేరళ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

- భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్

నవతెలంగాణ-కామారెడ్డి

నాగిరెడ్డిపేట్ మండలంలో గల కేరళ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థిపై దాడిచేసి వాతలు వచ్చే విధంగా కొట్టిన యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ అన్నారు. ఆ పాఠశాలపై సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నాగిరెడ్డిపేట్ మండల గోపాల్‌పేట్ గ్రామంలో ఉన్న కేరళ పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకొని పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతూ ఫీజులు కట్టకపోతే ఇష్టానుసారంగా దౌర్జన్యంగా దాడి చేసి వాతలు వచ్చే విధంగా కొడుతున్నారన్నారు. గతంలో ఇదే విధంగా జరిగితే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కేరళ పాఠశాల గుర్తింపును రద్దుచేసి యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యశ్వంత్, జిల్లా నాయకులు శ్రవణ్, అభిలాశ్, శ్రేయస్ తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ఎఫ్ఐ బోధన్ డివిజన్ ఉపాధ్యక్షులుగా డి.కిరణ్

నవతెలంగాణ-బోధన్

యూఎస్ఎఫ్ఐ బోధన్ డివిజన్ ఉపాధ్యక్షులుగా కిరణ్, సహాయ కార్యదర్శిలుగా నరసింహ, సాయిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోధన్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ గురించి చర్చించారు. బోధన్ డివిజన్ కేంద్రంలో విద్యా రంగ సమస్యలపై ఉద్యమించడానికి కమిటీని ఎన్నుకున్నట్టు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మొగిపురుగు లక్షణాలు కనిపిస్తే.. వెంటనే చర్యలు తీసుకోవాలి

- బీబీపేట్ ఏఈఓ రాఘవేంద్ర




పంటలను పరిశీలిస్తున్న ఏఈఓ

నవతెలంగాణ-కామారెడ్డి(బీబీపేట్)

మొగిపురుగు లక్షణాలు కనిపించిన వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఈఓ రాఘవేంద్ర అన్నారు. సోమవారం బీబీపేట్ మండలంలోని ఇస్సానగర్ గ్రామంలో వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏఈఓ రాఘవేంద్ర మాట్లాడుతూ.. ఇప్పటికి కొన్ని చోట్ల వరి నాట్లు వేసి 15 నుంచి 20 రోజులు అవుతుందని తెలిపారు. అక్కడక్కడ ఆకు చుట్టూ పురుగు (పచ్చ పురుగు) ఉధృతి ఉందన్నారు. అలాగే ఇంకొన్ని రోజుల్లో మొగి పురుగు కూడా ఆశించే అవకాశం ఉందని, వరిలో ఆకు చుట్టూ పురుగు, మొగిపురుగు లక్షణాలు కనిపిస్తే వెంటనే క్లోరన్త్రనిలిప్రోల్ 10 శాతం దీంతోపాటు లామ్డా సైహాలోత్రిన్ 5 శాతం మందు ఎకరానికి 100మీ.లి చొప్పున పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. నాటు వేసిన 25 రోజులకు మొదటి దఫా ఎరువులుగా యూరియా 25కిలోలు, పోటాష్ 15కిలోలు, పిలకల కోసం వాడే గంట మందులు కెమికల్ పేర్లు ఉన్నవి వాడవలసిందిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక



ఎన్నికైన నూతన గ్రామ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-బోధన్

సాలురా మండలం జాడిజమాల్పూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా పులి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా పులి దేవదాసు మాదిగ, ఉపాధ్యక్షులుగా పులి బాలు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పులి హనుమంతు మాదిగ, కోశాధికారిగా పులిగంగాధర్ మాదిగ, సభ్యులుగా పులి ఎల్లయ్య మాదిగ, పులి రవి మాదిగ, పులి గణేష్ మాదిగ, పులి సైదులు మాదిగ, జి.బాలాజీ మాదిగను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందర్న మారుతి మాదిగ, బూరె శంకర్ మాదిగ పాల్గొన్నారు. ఫిబ్రవరి 7న చేపట్టే వెయ్యి గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

చైనా మాంజాను వాడొద్దు

నవతెలంగాణ-పొతంగల్

మండలంలో చైనా మాంజాను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ సందీప్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దానిని ప్రభుత్వం నిషేధించినదని అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని గాలి పటాలకు, చైనా మాంజా ఉపయోగించవద్దని, దానివల్ల పక్షులకు, మనుషులకు కూడా హాని కలుగుతుందన్నారు.

25 బూత్ కమిటీల ఎంపిక



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-తాడ్వాయి


మండలంలోని ఆయా గ్రామాల్లో 25 బూత్ కమిటీల ఎంపికను పరిశీలించినట్టు బీజేపీ మండలాధ్యక్షులు సంతోష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మరో ఏడు కమిటీలు ఎంపిక చేయాల్సిందని, త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుట్టకాడి స్వామిరెడ్డి, ఓబీసీ మోర్చా ఎం.దత్తాత్రేయ, బూత్ అధ్యక్షులు ఎం.మహేష్, మహిపాల్, స్వామి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

రక్తదానం చేయడం వల్ల ఒక మనిషిని బతికించవచ్చని శ్రీ జగద్గురువు నరేంద్ర మహారాజ్ సంస్థాన్ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ సునీల్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ జగద్గురు నరేంద్ర మహారాజ్ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పెద్దకొడప్‌గల్‌లో జరిగిన రక్తదానం శిబిరంలో 47 మంది రక్తదానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు సౌదాగర్ గంగారం, మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు రమేష్, తానాజీ, ప్రేమ్‌సింగ్, మండల బజరంగ్‌దళ్ అధ్యక్షులు కుమ్మరి పండరి, నవీన్ గౌడ్, దేవిసింగ్, సాయికుమార్, బర్దవాల్ నరేష్, నరేంద్ర మహారాజ్ శిష్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పరీక్షలు నిర్వ హించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రక్త, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహణకు పబ్బ శంకర్‌తో పాటు, బర్ల మధు సహాయ సహకారాలు అందజేశారు. శిబిరంలో కే.గంగాధర్ (రిటైర్డ్ ఇఓ), మాజీ ఎంపిపి పవన్ కుమార్, నీలకంఠం సేట్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా రెండు బైకులు ఢీ.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని గాంధీ నగర్ సమీపంలో ఎదురు ఎదురుగా రెండు బైకులు ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ సోమవారం తెలిపారు. నందిపేట్ మండలంలోని వడ్డెర కుల వృత్తి అయిన రాళ్ళు కొట్టుకుని జీవనం సాగిస్తున్న సంపంగి సాయిలు(41), మక్కల ప్రవీణ్ పనులు ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నారు. ఈ సమయంలో నిజామాబాద్ నుంచి వస్తున్న బైక్ ఢీ కొనడంతో తీవ్ర గాయాలైన సాయిలును స్థానికులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య సంపగి లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కేసు నమోదు చేసుకున్నట్టు ఎస్ఐ తెలిపారు.

భారత రత్న సేవా పురస్కార గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణంలో సామాజిక సేవ రంగంలో జాతీయస్థాయిలో అవార్డు భారత రత్న సేవా పురస్కారం అందుకున్న పట్వారి తులసి కుమార్ ను పద్మశాలి సంఘం అధ్యక్షులు అంబాల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా పూలమాలశాలతో సన్మానించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశాలి సంఘానికి ముద్దుబిడ్డ సామాజిక స్పృహతో సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుండడం 15 సంవత్సరాలుగా వ్యక్తిగత ఖర్చుతో సేవలు అందించడం పట్టణానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు జిందం నరహరి, భాస్కర్ ,యగ్నేష్, పట్వారి గోపి కృష్ణ బాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

లాంగ్ జంప్ హై జంప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సురేష్



గోల్డ్‌మెడల్ అందుకుంటున్న నరేష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలను హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్ పల్లి, (ఇందల్‌వాయి మండలంలోని గన్నారం పాఠశాలకు) చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఈ సురేష్ లాంగ్ జంప్, హై జంప్ క్రీడల్లో సత్తా చాటి రెండింటిలోనూ గోల్డ్ మెడల్‌ను సాధించారు. ఈ సందర్భంగా గన్నారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు,ఓల్డ్ స్టూడెంట్స్ ఫిజికల్ డైరెక్టర్ సురేష్ ను సోమవారం ఘనంగా సన్మానించారు.

బీసీలను నమ్మించి మోసం చేసిన

కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేలా నిరసనలు

- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అబద్ధపు హామీలతో మోసపూరితమైన మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వైఖరికి వ్యతిరేకంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనె ల7వ తేదీన నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అందులో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ తెలిపారు. ఎన్నికలకు ముందు బీసీలకు లెక్కలేనన్ని వాగ్దానాలు చేసి డిక్లరేషన్ల పేరుతో అవాస్తవాలు అబద్ధాలను ప్రచారం చేసి బీసీల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను అణగదొక్కే రీతిలో వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని బీసీ లందరూ ఏకమై ఈ నిరసనల రూపంలో ఖండించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు, ప్రత్యేక రిజర్వేషన్లు బీసీ సంక్షేమ గురుకులాలకు పెద్ద ఎత్తున నిధులు, కులాల వారిగా ఏర్పాటు చేస్తానన్న ప్రత్యేక కార్పొరేషన్లు, నిధుల డిమాండ్లను సాధించేవరకు బీసీలందరూ ఐక్యంగా పోరాడాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తామని చెప్పి మాట మారుస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. హామీలను నెరవేర్చకపోతే భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా ఊరుకోబమని హెచ్చరించారు.

తప్పటడుగులు వేస్తే గమ్యం దూరమే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కౌమార దశలో తప్పటడుగులు వేస్తే జీవితంలో గమ్యాన్ని అందుకోలేరని వర్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ శిక్షకులు విద్యార్థులకు అవగాహనా కల్పించారు. సోమవారం మండలంలోని హాస కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ శిక్షకులు మల్లికార్జున్, విజయ్ కుమార్, సరిత విద్యార్థులకు అవగాహనకల్పించారు. పాఠశాలలో పక్షం రోజుల్లో మూడు విడతలుగా విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా కౌమారదశ - మార్పులు, ఎయిడ్స్ పై అవగాహన కల్పించడంతో పాటు రక్త హీనత, వ్యక్తిగత మార్పులు తదితర అంశాలపై సంస్థ కు చెందిన శిక్షకులు అవగాహనా కల్పించారు. జి కె, అబ్జెక్టివ్ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు రూ.35వేలు విలువ చేసే సౌండ్ సిస్టమ్ ను అందచేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఆంద్రయ్య కు దాతలు అంప్లిఫైర్, సౌండ్ బాక్స్ లు, కేబుల్ లను అందచేశారు. సౌండ్ సిస్టమ్ ఇచ్చిన దాతలు నాగరాజు, రాకేష్, తిరుమలేష్, నరేష్, పోషన్న,రాజేశ్వర్, గజానంద్‌ను ఎంఈఓ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని చింతలూరు గ్రామంలో గత మేనెలలో ప్రమాద వశాత్తు గుద్దేటి అశోక్ చనిపోయారు. వారికి కొలి ప్యాక్ సొసైటీలో సభ్యత్వం ఉన్నందున బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి బ్యాంకు మేనేజర్ శ్యామ్, సీఈఓ దయసాగర్ పాల్గొన్నారు

25ఏళ్లకు అపూర్వ సమ్మేళనం



ఒకే వేదికపైన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

25 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలిసి పలుకరించుకోవడం జీవితంలో మధుర జ్ఞాపకాలను గుర్తుచేసిందని డిసిసి డెలిగేట్ టి సుధాకర్ పేర్కొన్నారు.ఇందల్ వాయి మండలంలోని యెల్ల రెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-1996 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత సమ్మేళనం చేసుకోవడం జీవితంలో మరిచిపోలేనిదని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు అంతకుముందు అధ్యాపకులను ఘనంగా సత్కరించి సన్మానించారు కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్లు వేయించండి

- వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించండి
- నుడా చైర్మన్‌కు రోటరీ నగర్ శుభం కాలనీవాసుల వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్





నుడా చైర్మన్ కేశ వేణుకు సన్మానించి పుష్పగుచ్చం అందజేస్తున్న కాలనీవాసులు.. సమస్యల పరిష్కారంపై వినతిపత్రం అందజేత

కాలనీలో మట్టి రోడ్డు వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని, వర్షాకాలంలో బురద మయం గా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగు తుందని, కావున రోడ్లు వేయించాలని 7వ డివిజన్లోని రోటరీ నగర్ శుభం కాలనీవాసులు కోరారు. సోమవారం నుడా చైర్మన్ కేశ వేణు ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అన్ని పర్మిషన్లతో ప్రభుత్వానికి టాక్స్ కట్టి ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నామని కానీ తమ కాలనీకి రోడ్లు, విద్యుత్ లైట్లు లేవని వాపోయారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని చెత్త సేకరణ కూడా సక్రమంగా జరగడంలేదని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. నిజామాబాద్ నగర అభివృద్ధికి డివిజన్ కి కోటి రూపాయలు చొప్పున 60 కోట్లు మంజూరైనందున రోటరీ నగర్ లో గల శుభం కాలనీలో రోడ్లు వేయించాలని కోరారు. విద్యుత్ పోల్స్‌కు పలుచోట్ల 11 కెవి లైన్ ఉందని అక్కడ ఎల్‌టీ లైన్ ఏర్పాటు చేసి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. రెండు నెలల్లో రోడ్లు వేయిస్తానని, ఇతర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. అంతకుముందు కేశ వేణును కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో శుభం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గట్టయ్య, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి సత్యనారాయణ రావు, ఉపాధ్యక్షులు మీస మధు, జాయింట్ సెక్రెటరీ బొబ్బిలి రాజు, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

క్రీడలతో అంతర్జాతీయ గుర్తింపు

- క్రీడాకారుల ప్రోత్సాహానికి కృషి
- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి
- 4 స్టార్ మీడియా ఆధ్వర్యంలో ఎంపిఎల్ ప్రారంభం

నవతెలంగాణ-కంఠేశ్వర్

క్రీడల ద్వారా క్రీడాకారులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ శైలజ గ్రౌండ్‌లో 4 స్టార్ మీడియా జెడ్ఆరెస్ 2025 ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాజిరెడ్డి గోర్ధన్, బిఆరెస్ పార్టీ ఇన్‌చార్జి, ఆయేషా వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ అయేషా ఫాతిమా అమీర్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే అన్ని జట్ల క్రీడాకారులను పరిశీలించారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో క్రికెట్ ప్రచారం కోసం 4 స్టార్ మీడియా గతంలో గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణలో క్రీడల ప్రోత్సాహానికి విశేషమైన చర్యలు తీసుకున్నారని అన్నారు. అయేషా ఫాతిమా అమీర్ మాట్లాడుతూ 4 స్టార్ మీడియా సభ్యులను అభినందిస్తూ యువతను సంఘవ్యతిరేక కార్యకలాపాల నుండి కాపాడుతూ వారిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న 4 స్టార్ మీడియా నిజామాబాద్ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు బాజిరెడ్డి జగన్, 4 స్టార్ మీడియా సభ్యులు రాష్ట్రీయ సహారా స్టాఫ్ రిపోర్టర్ ఎం ఏ మాజిద్, ఎడిటర్ అవామ్ టివి ముహమ్మద్ నయీమ్ కమర్, మహావర్ ఎడిటర్ గౌస్, మున్సిఫ్ టివి బ్యూరో ముహమ్మద్ అఫ్జల్ ఖాన్ ల, ముహమ్మద్ జాకీర్ జెడ్ అరిస్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో అన్ని జట్లే కాకుండా క్రీడాకారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కంఠేశ్వర్



పాలాభిషేకం చేస్తున్న మానాల

ఎన్నికల్లో ఇచ్చిన రైతు భరోసా హామీ మేరకు రైతులకు 12000 రూపాయలు రైతు భరోసా,భూమిలేని పేదలకు 12000 రూపాయలు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,రేషన్ కార్డుల మంజూరు ఈ నెల 26 తేదీన చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం సోమవారం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రత్నాకర్, జావేద్ అక్రమ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, సేవాదళ్ సంతోష్, బొబ్బిలి రామకృష్ణ, ఈసా,అబ్దుల్ అజీజ్,అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో రోబోటిక్ క్యాంప్

నవతెలంగాణ-మోపాల్



రోబోటిక్స్‌పై ప్రాక్టికల్ చేస్తున్న విద్యార్థులు

మండలంలోనీ కంజర గ్రామ శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో హైదరాబాద్ సోహెమ్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సోమవారం రోబోటిక్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా సోహెమ్ మాట్లాడుతూ. మారుమూల ప్రాంతాలలో కూడా టెక్నాలజీ అభివృద్ధి చెందాలని దీని ప్రారంభించామన్నారు. విద్యార్థి దశ నుండే ప్రారంభం చేయించాలని, దానిలో భాగంగా ప్రత్యేకంగా కొన్ని కళాశాలలను, విద్యాలయాలను ఎంపిక చేసుకున్నారు. అందులో భాగంగా కంజర పాఠశాల ఎంపిక అయిందనానరు. తమ పాఠశాల ఎంపికైనందున కళాశాల ప్రిన్సిపాల్ విజయలలిత హర్షం వ్యక్తం చేశారు. ఈ శిక్షణలో రోబోటిక్స్ మీద అవగాహన కలిగిస్తూ సెన్సర్స్, ఎలొసిడిలు, ఎల్ఈడి మొదలైనవి రోబోటిక్ ద్వారా ఎలా పనిచేస్తాయి అని ప్రాక్టికల్‌గా విద్యార్థినులతో చేయించారు. రోబోటిక్స్ టీమ్ మెంబర్ వర్షిత్, ఎస్ఆర్‌కె అండ్ ఆర్‌కే కళాశాలల నుండి 11 మంది శిక్షకులు 9వ,10 వ తరగతి నుండి 134 మంది విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఇందులో నుండి 30 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి ఏడు రకాల చాలెంజ్ లను ఇవ్వడం జరిగింది. వీరిలో ఇద్దరు విద్యార్థులను రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్‌కి ఎంపిక చేస్తామని టీమ్ మెంబర్ వర్షిత్ తెలిపారు. ఈ శిక్షణకు జోనల్ అధికారిణి ఫ్లోరెన్స్ రాణి స్వయంగా పర్యవేక్షించి విద్యార్థినులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పులు

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా వేల్పుల వరుణ్ మాదిగ ఎన్నిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఫిబ్రవరి 7న వెయ్యి గొంతులకు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ అన్నారు. సోమవారం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల విస్తృత స్థాయి సమావేశం మండలంలోని అర్గుల్ గ్రామ మైత్రి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకేపల్లె ప్రేమ్ మాదిగ ప్రారంభించారు. ఈ సమావేశం ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు, మండల ఇంఛార్జి శ్రీదీప్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట స్వామి మాదిగ పాల్గొన్నారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, గౌరవ అతిథిగా ఎంఎస్పి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సరికెళ్ళ పోశెట్టి మాదిగ పాల్గొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. 30 ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ , మాదిగల కోసం, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం చేస్తున్నాడని, ఇప్పుడు వర్గీకరణ పోరాటం చివరి దశలో ఉందని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక..

ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వేల్పుల వరుణ్ మాదిగను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల నిజామాబాద్ జిల్లా కమిటీ మండల అధ్యక్షుడు వేల్పుల వరుణ్ మాదిగ కి అభినందనలు తెలిపారు. ఫిబ్రవరి 7 నాడు జరిగే వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా నుంచి 10 వేలకు పైగా డప్పులు తరాలలని పిలుపునిచ్చారు. వచ్చే ప్రతి నాయకుడు, కార్యకర్త డప్పుతో రావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు తెడ్డు గంగారాం మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు మెయిలరం బాలు మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకులు యమున మాదిగ, సత్తెక్క, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ, ప్రదీప్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంకేపల్లీ రాములు మాదిగ, సంకెపల్లె ప్రేమ్ మాదిగ, మేకల కైలాస్ మాదిగ, కొక్కెర సుధాకర్ మాదిగ, రాజేష్ ఖన్నా మాదిగ, నరేష్ మాదిగ, విజయ్ మాదిగ, గోపాల్ మాదిగ, బుజ్జి మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు సందేశ్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

ప్రజల పక్షపాతి నవతెలంగాణ దినపత్రిక

నవతెలంగాణ-మెండోర

ప్రజల పక్షపాతి నవతెలంగాణ దినపత్రిక అని ఎంపీడీవో వనజ అన్నారు. నవతెలంగాణ క్యాలెండర్ , డైరీలను మండల ఎంపిడిఓ వనజ మండల పరిషత్ కార్యాలయం లోని తన ఛాంబర్‌లో సోమవారం ఆవిష్కరించారు. నవతెలంగాణ దినపత్రిక పాఠకులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ప్రజల సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళుతూ పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తుందన్నారు. మరో వైపు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సైతం ప్రజల వద్దకు తీసుకెళుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో తనవంతు పాత్ర పోషించాలని సూచిం చారు. ఉన్నది ఉన్నట్లుగా రాసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన పత్రిక నవతెలంగాణ అని అన్నారు. నవతెలంగాణ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కథనాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలకు సమాజంలో జరుగుతున్న ఘటనలపై తెలియజేసే బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో మెండోర మండల విలేకరి రాజేశ్వర్, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌కు మగ్గిడి పూర్వవిద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్



సౌత్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌కు మండలంలోని మగ్గిడి పూర్వ విద్యార్థులు ఎంపిక అయినట్టు పాఠశాల పిడి మధు సోమవారం తెలిపారు. నేటి నుండి 11వ తేదీ వరకు చెన్నైలో జెప్పియర్ యూనివర్సిటీలో వాలీబాల్ సౌత్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ బాలికల విభాగంలో జరుగుతుందని అన్నారు. దీంట్లో మగ్గిడి పాఠశాల పూర్వ విద్యార్థినులు నవీన, కీర్తి తమ తమ యూనివర్సిటీల తరపున పాల్గొంటుందని తెలిపారు. నవీన ప్రస్తుతం మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్లో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతుందన్నారు. ఈమె ఉస్మానియా యూనివర్సిటీ తరపున కీర్తి జిజి కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ తెలంగాణ యూనివర్సిటీ తరపున టోర్నమెంట్లో పాల్గొంటున్నారని తెలిపారు. వీరు ఎంపిక పట్ల గ్రామ మాజీ సర్పంచ్ సుమలత నర్సయ్య వీడిసి సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు హరిత ఉపాధ్యాయ బృందం వర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్



పాలాభిషేకం చేస్తున్న ముత్యాల సునీల్‌కుమార్

నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందున సోమవారం బాల్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎవరు ఆలోచన చేయని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిలేని నిరుపేదలకు ఏట 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం పట్ల ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేసినట్లే పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల బాల్కొండ నియోజకవర్గ ప్రజానీకం తరపున ముత్యాల సునీల్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు జి.మోహన్ రెడ్డి, బాల్కొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మైనారిటీ మండల అధ్యక్షుడు జావిద్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి ,డైరెక్టర్ లు ఇమ్రాన్ ఖాన్, కిషన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అరవింద్, ఉపాధ్యక్షుడు విక్కీ, కార్యదర్శి సన్నీ, నాయకులు యునుస్, కుందారపు శ్రీనివాస్, వాహబ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్కాపూర్ విడిసికి విరాళం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని మల్కాపూర్ తండా గ్రామ యువ నాయకుడు బానోత్ శీను నాయక్ గ్రామ అభివృద్ధి కమిటీ వారికి తన వంతుగా 13,500 రూపాయలు విరాళాన్ని విడిసి చైర్మన్ రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి విస్లావత్ అరవింద్ నాయక్ వారి ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. (విడిసి కార్యాలయంలో 30 కుర్చీలు, 3 టేబుళ్లకోసం విరాళం అందజేశారు. కార్యక్రమంలో విడిసి కోశాధికారి బానోత్ గోపాల్ నాయక్, విడిసి సభ్యులు విస్లావత్ సంతోష్ కుమార్, బానోత్ ప్రతాప్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బానోత్ శీను నాయక్‌కు విడిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపింది.

యూనివర్సిటీ లైబ్రరీలో తాగునీరు, వైఫై సమస్య తీర్చండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గత కొన్ని రోజులుగా యూనివర్సిటీలోని లైబ్రరీలో నీటి సమస్య, వైఫై అంతరాయం ఉన్నందున విద్యార్థులకు తాగడానికి నీరు సరిగ్గా అందుబాటులో లేకపోవడం వల్ల లైబ్రరీలో చదువుతున్న వివిధ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు అంతరాయం కలుగుతుందని దానిని వేంటనే పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ గిరిజన శక్తి ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం ప్రొఫెసర్ యాదగిరి కి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షులు శ్రీను రాథోడ్, వైస్ ప్రెసిడెంట్ సంజు నాయక్, శ్రీకాంత్, శేఖర్, ముస్తఫా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | జనవరి 07, 2025 | www.navatelangana.com

జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ గాంధారి శాఖ ఏటీఎం సేవలు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలో గల కోఆపరేటివ్ బ్యాంక్ గాంధారి బ్రాంచ్‌లో సోమవారం ఏటీఎం సేవలను ప్రారంభించారు. గాంధారి మండల కేంద్రంలో గల కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎటిఎం కేంద్రాన్ని గాంధారి సొసైటీ చైర్మన్, పెద్దబూరి సాయికుమార్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్, ఏటీఎంను ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఏజీఎం భీమ్‌రావు, బ్రాంచ్ మేనేజర్ శ్రీపాల్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఉదల్ సింగ్, సొసైటీ సీఈవో గాండ్ల సాయిలు, సిబ్బంది రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ఏటీఎంను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2025-2026 సంవత్సరానికి గాను విద్యార్థులు 6 నుంచి 10వ తరగతి వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఫెరోజ్ హైదర్ పేర్కొన్నారు. జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ లోపు ఆన్లైన్లో ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టి, బీసీ, విద్యార్థులు 125 రూపాయలు, ఇతరులు 200 రూపాయలను ఆన్లైన్లో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఫిబ్రవరి 3 నుంచి ఆన్లైన్లో తీసుకోవాలని ఆయన సూచించారు. ఆరో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13వ తేదీల్లో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆయన అన్నారు. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం రెండు నుంచి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

అబద్ధపు హామీలతో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్

- స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు
- మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో రైతులను నిండా ముంచి మోసం చేసిందని.. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో రాస్తారోకో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు అడ్డగోలుగా అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికలకు ముందు రైతులకు ఎకరాకు రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15000 రైతు భరోసా ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. తీరా అధికారంలోకి వచ్చాక రూ.12000 మాత్రమే చెల్లిస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. భూమి లేని కౌలు రైతులకు కూడా 12 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి ఇప్పటివరకు దాని జాడ కూడా లేదన్నారు. ఇంకా ఎన్ని రోజులు రేపు మాపు అని రైతులను మభ్యపెడుతూ కాలయాపన చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో ఎన్నికల సమయంలో కేసీఆర్‌ను విమర్శిస్తూ రేవంత్‌రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఇప్పటికైనా చేసిన వాగ్దానాలు, ఇచ్చిన హామీలు అన్ని అబద్ధమేనని ఒప్పుకుంటూ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల పక్షమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు జలంధర్‌రెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకోలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-గాంధారి

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన మండలంలోని సీతాయిపల్లి, చెన్నాపూర్ గ్రామ శివారు పరిధిలోని అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తి (40-45) ఉరేసుకుని ఉండటాన్ని గమనించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బిలాల్‌వార్ రవి గాంధారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ ఆంజనేయులు, సదాశివనగర్ సీఐ సంతోష్‌గౌడ్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పంపారు. మృతుడు పచ్చ, తెలుపు కలర్ టవల్, నీలి రంగు తెల్లని, లేత పసుపు రంగు లైనింగ్ ఫుల్ షర్ట్, బ్లాక్ కలర్ జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడని ఎవరైనా గుర్తుపడితే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

పాస్ బుక్ ఉంది.. కానీ భూమి లేదు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పట్టా పాస్ బుక్ ఉంది.. కానీ భూమి లేదని ఓ వ్యక్తి ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని పోచారం గ్రామ శివారులో 287/ఆ/1/1లో 1.2250 భూమి టి.12130120223 నందు ఖాతా నెంబరు 702 బాపూరావు అనే పేరుపై ఉందని, కేవలం పట్టా పాస్ బుక్ ఉన్నా.. భూమి లేదు. ఈ పట్టాపాస్ బుక్‌పై రుణం పొందినట్లు మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంకులో రికార్డు ఉంది. రుణ మాఫీ అయి తిరిగి రుణం పొందవచ్చు అన్నట్టు అనుమానంగా ఉంది. ఈ విషయంపై తగు చర్యలు తీసుకొని పొందిన రుణం తిరిగి ప్రభుత్వానికి చెందే విధంగా చూడాలని పోచారం గ్రామానికి చెందిన చౌదరి శ్రీనివాసరావు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు.

అనుమతి లేని కిరణా షాప్ సీజ్


అనుమతి లేని కిరాణా షాప్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో బిటిఎస్ వద్ద ఉన్న కిరాణా షాప్‌ను అనుమతి లేకుండా నిర్వహిస్తున్న కారణంగా ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీడీవో రాజ్ కిరణ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాబు సోమవారం తనిఖీ చేసి సీజ్ చేశారు. గతంలోనే సెట్ బ్యాక్ లేని కారణంగా ప్రజావాణిలో ఫిర్యాదు వచ్చినందున సెట్ బ్యాక్ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ నుంచి అనుమతి లేకుండా నిర్వహిస్తున్నందుకు మరోసారి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరంతో పాటు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతినిత్యం రవాణశాఖ ఉద్యోగులు ఎన్నో ఒత్తిడులకు గురవుతూ ఉంటారని, ఆ ఒత్తిడిలకు లోనుకాకుండా అప్పుడప్పుడు సామాజిక బాధ్యతగా కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలను చేస్తామన్నారు. అందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేసినట్టు వివరించారు. దీంతోపాటు లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు లింబాద్రి, జిల్లా రవాణా శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

లక్ష్మాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే నిధులతో బోర్లు తవ్వకం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సోమవారం ఎన్ఆర్ఈజీస్ కింద సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశానుసారం లక్ష్మాపూర్ గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభించారు. అనంతరం మండలంలోని రుద్రారం గ్రామంలో చాలా రోజుల నుంచి గ్రామస్తులు తాగునీటి సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుతో మాట్లాడి సొంత నిధులతో బోరును తవ్వకం ప్రారంభించారు. తాగునీటి సమస్య పరిష్కరించినందుకుగానూ గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

ఎన్సీడీ కార్యక్రమంపై అవగాహన

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఎన్సీడీ కార్యక్రమంపై వైద్య సిబ్బందికి, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి నెలా బీపీ, షుగర్ పేషెంట్లకు నెలనెలా మందులు అందించాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. క్రమం తప్పకుండా ప్రతినెల మందులు అందించాలని, మందుల పంపిణీలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, ఎన్సిడి డిస్టిక్ కోఆర్డినేటర్ సిద్ది రామేశ్వర్, సూపర్వైజర్లు యాదగిరి, ప్రదీప్, సుభాష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్‌బుక్స్‌ను ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సోమవారం అందజేశారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు ఆదేశానుసారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి గత రెండు వారాల క్రితం ఆ గ్రామంలోని గ్రామస్తుల కోరిక మేరకు మండల ప్రాథమికోన్నత పాఠశాలనపు సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తన సొంత డబ్బులతో 33 మంది విద్యార్థులకు బ్యాగ్స్, వాటర్ బాటిల్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు దివ్య శ్రీ, విద్యార్థులు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ టీచర్ గోదావరి, అమ్మ ఆదర్శ కమిటీ ఇంద్రజ, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణాగౌడ్‌తో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సొసైటీ చైర్మన్ బొండ్ల సాయిలు, భిక్కనూర్ సంజీవ్‌రెడ్డి, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్, గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, తిమ్మాపూర్ గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, సాయి బాబా, గంగారాం, సత్యనారాయణ, నరేందర్, వెంకట్, షెవ్వ గంగారాం, చిమ్మ సత్యనారాయణ, నీల సాయిబాబు, నరేందర్, రామ గౌడ్, ఎవన్, చాకలి రఘు, సంతోష్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వెల్లుట్ల మాజీ సర్పంచ్ గంట రాజేశ్వరి సాయిలు, నగేష్‌గౌడ్, ధనావత్ బన్సీ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బ్యాగ్స్, బాటిల్స్, నోట్‌బుక్స్ పంపిణీ

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం


సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ.. ఆదివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఉపాధి హామీ కూలీలకు జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఏడాదికి రూ.12,000 ఇస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. ప్రజా సంక్షేమాలను దృష్టిలో పెట్టుకొని తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, గత ప్రభుత్వం రైతుబంధు కింద పదివేల రూపాయలను కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం దానిని 12 వేల రూపాయలకు పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.సాయిరెడ్డి, జావీద్ ఉద్దీన్, ఎమ్మెల్ రాజు, గియాసద్దీన్, సాయిబాబా గౌడ్, బి.రవి, ఓ.మోహన్, గంగా కృష్ణ, కుదూస్, యువజన నాయకులు కార్తీక్ యాదవ్, సిద్ధ సాయిలు, శంషాద్దీన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలో పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్, డైరీని మాజీ జడ్పీటీసీ తీర్మల్ గౌడ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియూ యూనియన్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి బోడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో గల నూతనంగా జరుగుతున్న అయ్యప్ప గుడి నిర్మాణానికి కరెంటు లేక తీవ్ర ఇబ్బంది ఏర్పడడంతో మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వాములు సదాశినగర్ గ్రామంలో గల కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించి కరెంటు సమస్యను తీర్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు అయ్యప్ప స్వాములు పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి, స్థానిక అయ్యప్ప స్వాములు, మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఎస్సీ సెల్ మండల జనరల్ సెక్రటరీ జగ్గ బాలరాజ్, సీనియర్ నాయకులు కోతి లింభారెడ్డి, సుధాకర్‌రెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోతి మహేందర్, జనగామ రాములు, జనగామ రాజు స్వామి, పెసర సాయిలు స్వామి, చందు స్వామి తదితరులు పాల్గొన్నారు.


ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

సమాజ సేవే మాధవసేవ

- సమాజ సేవ జాతీయ అవార్డు గ్రహీత బుద్ధిరాజ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమాజ సేవే మాధవ సేవతో సమానమని నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అన్నారు. బహుజన రచయితల 17వ జాతీయ సమ్మేళనం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డును బుద్ధిరాజ్‌కు ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో బుద్ధిరాజ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని 2007 నుండి గోసంగి సమాజం కోసం తాను నిర్వహించిన సమాజ సంక్షేమ, విద్య విజ్ఞానార్జన ప్రాముఖ్యత, ప్రభుత్వ పథకాల సద్వినియోగం, సమాజంలో చైతన్యం తీసుకురావడానికి చేసిన కృషికి అవార్డు అందజేసారని అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో గోసంగి సమాజ సేవా విభాగం, ఉద్యోగుల సంక్షేమ సంఘం, యువజన సంఘం, మహిళా విభాగం, విద్య ట్రస్ట్ ద్వారా సేవలందజేయడానికి చేసిన కృషి ఫలితమే ఈ అవార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సయ్య, కళాశాల సీనియర్ అధ్యాపకులు ఫయీముద్దీన్, అధ్యాపకుల పాల్గొన్నారు.

అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ టాపర్స్‌కు సన్మానం


నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యార్థులు గణిత శాస్త్రం ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని, గణితంలో నైపుణ్యం పొందిన వారు ఏ పోటీపరీక్షల్లో నైనా సులభంగా విజయం సాధించగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఆదర్శనగర్ లోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అల్ఫోర్స్ గణిత మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్‌లో రాణించిన నిర్మల్ ప్రాంత విద్యార్థులకు నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రామానుజన్ అద్భుతాలు సృష్టించి యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించి ప్రత్యేక స్థానాన్ని కైవసం చేసుకున్నారని ప్రశంసిస్తూ వారు చేసిన సేవలు చాలా చిరస్మరణీయమని అన్నారు.

రామానుజన్ స్మారకార్థమై అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి నిర్వహిస్తున్న అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్టులో ఈ సంవత్సరం సైతం వివిధ ప్రాంతాల విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా పరీక్ష నిర్వహించి అందులో అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రాంతాలవారీగా పురస్కారాలు అందజేసినట్లు తెలిపార. నిర్మల్ ప్రాంత విద్యార్థులకు అట్టహాసంగా వేడుకగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. మరిన్ని అద్భుత విద్యాలయం నమోదు చేసి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా రామానుజన్ విశిష్టతను తెలియజేసే అటువంటి ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు. విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


టాపర్స్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్, పోచారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన బాలబాలికలకు, ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రజిత, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కౌమార దశ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 8, 9, 10, తరగతుల విద్యార్థులకు వివిధ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల బాల బాలికలు పాల్గొన్నారు.

సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నాగాపూర్ గ్రామంలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, కాంగ్రెస్ నాయకులు బుచ్చి మల్లయ్య, మారయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాగర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు రాజేశ్వర్, కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, మల్లయ్య ప్రదీప్, మహిళా సంఘం అధ్యక్షురాలు బలహంస పాల్గొన్నారు.

కోనసముందర్ సింగిల్ విండో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2025 క్యాలెండర్ ను విండో అధ్యక్షులు సామ బాపురెడ్డి ఆవిష్కరించారు. సోమవారం విండో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ బాపురెడ్డి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ విండో ఆధ్వర్యంలో తయారు చేయించిన క్యాలెండర్లను విండో పరిధిలోని రైతులందరికీ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు ఆకుల రాజన్న, విండో కార్యదర్శి కార్తీక్ కుమార్, పాలకవర్గ సభ్యులు, విండో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

బాధితుల గొంతుక గొర్రెపాటి మాధవరావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

హక్కుల యోధుడు, ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు చిత్రపటానికి ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్టలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ మాట్లాడుతూ గొర్రెపాటి మాధవరావు ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారని, బలహీనుల హక్కులను అణచివేస్తున్నప్పుడు రాజ్య హింస పెరుగుతున్నప్పుడు బాధితుల గొంతుకై నిలిచాడని అన్నారు. ఈనెల 11 న జరిగే గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్రియ, మహిళా సంఘం నాయకులు అరుణ రేఖ, స్వప్న లక్ష్మి పాల్గొన్నారు.

9న మైనారిటీ కమిషన్ చైర్మన్ రాక

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ ఈ నెల 9న నిజామాబాద్ పర్యటనకు విచ్చేస్తున్నారని అధికార వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల తొమ్మిదిన 10 గంటలకు జిల్లా అధికారులతో సమావేశం కానున్నారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 2గంటల వరకు మైనారిటీ వర్గాల వారి నుండి విజ్ఞాపనలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు.